క్లుప్తంగా

రెవెన్యూ శాఖకు లేఖ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని రాయల్ గార్డెన్-2 పామ్‌ల్యాండ్‌కు నాలా కన్వెన్షన్ గుర్తింపు కోసం రెవెన్యూ శాఖకు లేఖ అందజేసినట్లు ఎంపీఓ పద్మావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయల్ గార్డెన్ -2 పామ్‌ల్యాండ్‌పై వస్తున్న ఆరోపణలో నేపథ్యంలో లేఖ అందజేసినట్లు పేర్కొన్నారు. నాలా కన్వెన్షన్‌కు సంబంధించి రెవెన్యూ శాఖ నుంచి వివరాలు అందిన అనంతరం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక


ఎంఏ మజీద్

రామన్నపేట : రామన్నపేట బార్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎంఏ మజీద్, ఉపాధ్యక్షుడిగా గాలి లింగయ్య, ప్రధానకార్యదర్శిగా కేమ రామదాసు, సహాయకార్యదర్శిగా దంతూరి సత్తయ్య , లైబ్రరీ, సాంస్కృతిక కార్యదర్శిగా సుక్క శ్రవన్‌కుమార్, కోశాధికారిగా మామిడి వెంకట్‌రెడ్డి, సభ్యులుగా సంగిశెట్టి బాలరాజు, నోముల స్వామి, బి.దినేష్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా శోభన్ బాబు వ్యవహరించారు.

బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పరమేష్


తాడూరి పరమేష్

చౌటుప్పల్ : చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన తాడూరి పరమేష్ ఎన్నికయ్యారు. గురువారం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్ష పదవికి తాడూరి పరమేష్, గంగదేవి రవీందర్‌లు బరిలో నిలిచారు. తాడూరి పరమేష్‌కు 27ఓట్లు, రవీందర్‌కు 12ఓట్లు వచ్చాయి. దీంతో పరమేష్‌ను బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికల అధికారులు కానుగుల వెంకటయ్య, రాధాకృష్ణ, శంకరయ్యలు ప్రకటించారు. తన ఎన్నికకు సహకరించిన న్యాయవాదులకు పరమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడిగా లింగయ్య


నియామకపత్రం అందుకుంటున్న లింగయ్య

వలిగొండ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ఉపాధ్యక్షుడిగా మంటి లింగయ్యను నియమిస్తూ ఆ సంఘం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి క్రిష్టఫర్, నోముల శంకర్, జోగు అంజయ్య, సుదర్శన్, రమేష్, లింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు చేనేత సంఘం మహాసభ

చౌటుప్పల్ : చౌటుప్పల్ చేనేత సహకార సంఘం 48వ వార్షిక, 61వ సాధారణ మహాసభను శుక్రవారం నిర్వహించనున్నట్లు సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ కందగట్ల భిక్షపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాసభకు పాలక వర్గం, చేనేత నాయకులు, కార్మికులు, ప్రతినిధులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బొడ్రాయి వార్షికోత్సవం

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో శుక్రవారం నుంచి బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు దేవస్థాన ఉత్సవ కమిటీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. శుక్రవారం ఉదయం హోమాలు, బొడ్రాయికి అభిషేకాలు, జలాభిషేకం, అలంకరణ నైవేద్యం, 30న దిష్టికుంభం, బొడ్రాయికి బోనాలు సమర్పించారు. 31న విందు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వైఎస్ పాలనలోనే బేడబుడిగ జంగాలకు మేలు

రామన్నపేట : డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలోనే బేడబుడిగ జంగాలకు మేలు జరిగిందని బేడ బుడిగజంగం హక్కు దండు రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి హనుమంత్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం బేడ బుడిగ జంగాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట మోతె వెంకటేష్, యాదగిరి, ముగ్గు నర్సింహ, చల్ల గంగరాజు, కళ్లెం నరసింహ ఉన్నారు.

మ్యాట్లు బహూకరణ


మ్యాట్లు అందజేస్తున్న భక్తులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి శ్రీ శంభులింగేశ్వరస్వామి దేవాలయానికి దొమ్మాటి లింగారెడ్డి-సంధ్య దంపతులు గురువారం మ్యాట్లను బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వనం సత్తయ్య, స్వామి, రంగయ్య, పోచబోయిన జంగయ్య పాల్గొన్నారు.

లక్ష్యం దిశగా అడుగులు

- ముమ్మరంగా కొనసాగుతున్న పన్నుల వసూళ్లు
- వందశాతం లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రత్యేక కార్యాచరణ
- ఇప్పటివరకు మున్సిపాలిటీలో 54శాతం, గ్రామాల్లో 91శాతం వసూలు


పోచంపల్లి పట్టణంలో ఇంటి పన్ను వసూలు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది


దంతూర్‌లో పన్నులు వసూలు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో ప్ర ధాన ఆదాయ వనరైన పన్నుల వసూళ్లపై అధికారులు దృష్టి సారించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులు వందశాతం వసూలు అయ్యేలా అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో ఇప్పటి వరకు 91శాతంతో పన్నులు వసూలు చేసి మండలాన్ని జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపారు. రూ.కోటి 47లక్షల 19వేలు పన్నులు వసూలు చేయాల్సి ఉండగా కోటి 34లక్షల 67వేల రూపాయలను వసూలు చేశారు. మండలంలో మొత్తం 22 గ్రామ పంచాయతీలు ఉండగా గౌస్‌కొండ గ్రామంలో వందశాతం పన్నులు వసూలు చేశారు. అలాగే వంకమామిడి, జగత్‌పల్లి గ్రామాల్లో 99శాతం పన్నులు వసూలయ్యాయి. మరో 12 గ్రామాల్లో 90శాతంకు పైగా పన్నులు వసూలు చేశారు.

మున్సిపాలిటీలో 54శాతం..

పన్నుల వసూళ్లలో మున్సిపాలిటీ లక్ష్యానికి ఆమడ దూరంలో ఉంది. పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పోచంపల్లి, రేవనపల్లి, ముక్తాపూర్‌లో 4858 గృహాలు ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం కోటి 75లక్షల 35వేల వసూలు లక్ష్యం ఉండగా ఇప్పటివరకు కేవలం రూ. 94.64 లక్షలు మాత్రమే వసూలయ్యాయి.

మొండి బకాయిదారులకు రెడ్‌నోటీసులు

పన్నులు చెల్లింపులో పట్టణ ప్రజల్లో స్పందన కరువైంది. మున్సిపాలిటీలో వందశాతం పన్నులు వసూల చేయాలని లక్ష్యంగా అధికారులు విస్తృత ప్రచారం కల్పించారు. ఇంటి యజమానులకు ఇంటి పన్ను చెల్లించాలని నోటీసులు జారీ చేశారు. మొండి బకాయిదారులకు రెడ్‌నోటీసులు జారీ చేశారు. బిల్లు కలెక్టర్‌తో పాటు ఇద్దరు అసిస్టెంట్‌లతో కలిపి టీమ్‌లు ఏర్పాటు చేశారు. వారు ఇంటింటా తిరుగుతూ రోజువారీ టార్గెట్ పెట్టుకుని పన్నులు వసూల్ చేస్తున్నారు. బిల్లు కలెక్టర్లే కాకుండా పన్నుల వసూళ్లకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. దీనికితోడు ఆన్‌లైన్‌లో కూడా పన్నులు చెల్లించే వెలుసుబాటు కల్పించారు. మరో మూడు రోజులు మాత్రమే గడువు మిగిలి ఉండడంతో వార్డుల్లో ఇంటింటికీ వెళ్తూ పన్ను చెల్లింపులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రజలు సహకరించాలి



ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి. ప్రతినెల పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు, పారిశుద్ధ్య నిర్వహణ, నీటి సరఫరాకు చెల్లించాల్సి ఉంటుంది. ప్రజలు ఇంటికి వచ్చే బిల్లు కలెక్టర్‌కు లేదా మున్సిపల్ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్‌లో కూడా పన్నులు చెల్లించవచ్చు. ఇంటి పన్నులు చెల్లించకపోతే నల్లాలు కట్‌చేస్తాం.

– వీరారెడ్డి, మున్సిపల్ కమిషనర్, భూదాన్‌పోచంపల్లి

91శాతం వసూలయ్యాయి



మండలంలో ఇప్పటి వరకు 91 శాతం పన్నులు వసూలయ్యాయి. వంద శాతం లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నాం. మొదటి నుంచి ఆస్థి పన్నులపై ప్రజలను చైతన్యం చేశాం. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఇంటింటికీ తిరిగి పన్నులు వసూలు చేయిస్తున్నాం. దీర్ఘకాలికంగా బకాయిలు చెల్లించని వారికి నోటీసులు ఇచ్చి పన్నులు చెల్లించాలని చెప్పాం. గౌస్‌కొండ గ్రామంలో 100 శాతం పన్నులు వసూలయ్యాయి.

– భాస్కర్, ఎంపీడీఓ, భూదాన్‌పోచంపల్లి

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

- ఎమ్మెల్యే మందుల సామేల్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు: దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐకేపీ, సింగిల్‌విండోల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని కలెక్టర్లను, డీఆర్‌డీఏ పీడీలను కోరినట్లు తెలిపారు. తూనికలు, కొలతల అధికారులు వేబ్రిడ్జిల కాంటాలను పరిశీలించాలన్నారు. అక్రమాలకు పాల్పడే నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యం తరుగు పేరుతో క్వింటాకు 2 కిలోలు, రెండు శాతం కమిషన్‌తో ప్రైవేట్ వ్యాపారులను రైతులను మోసం చేస్తున్నారని అధికారులు పర్యవేక్షణ చేసి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిష్ఠానం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ పోలినేని ఆనందమ్మ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పోలినేని స్వామిరాయుడు, పల్లపు సమ్మయ్య, చేతరాశి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

ఆలేరురూరల్ : ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బందెల సుభాష్ అన్నారు. పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల పొలాలకు సాగునీరు తెచ్చిన పాపాన పోలేదన్నారు. ఆలేరు పెద్దవాగు నుంచి హైదరాబాద్‌కు ఇసుకను తరలించి ఈ ప్రాంతాన్ని ఎడారిగా మారుస్తున్నారని ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణతో భూగర్భ జలాలు అడుగంటి రైతుల బోర్లలో నీరందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నంద గణేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు పూల హనుమంతు, కళ్లెం రాజు, నరేందర్, సదానందం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కసిరెడ్డి నారాయణ రెడ్డి

బీబీనగర్: ఈ నెల 30 నుంచి జరగనున్న మండలంలోని వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం మాజీ జడ్పీ చైర్మన్, ఉత్సవ కమిటీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అచ్చయ్యగౌడ్, బస్వయ్య, శ్రీనివాస్‌రెడ్డి, చెర్కు బాల్‌రాజుగౌడ్, ప్రభాకర్, అశోక్, దశరథ, శ్రీనాథ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి


పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు తవిటి వెంకటేష్, మహిళా ప్రధాన కార్యదర్శి తవిటి లక్ష్మితో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వంద రోజుల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశంగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మాజీ ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య, నాయకులు కోరె మల్లేశం, కట్టెకోల హన్మంతు గౌడ్, కానుకుంట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు


పూజలు నిర్వహిస్తున్న బీర్ల ఐలయ్య

వలిగొండ : మండలంలోని మొగిలిపాకలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ భ్రమరాంబ కేతమ్మ సహిత మల్లికార్జున స్వామి, ఎల్లమ్మ, మైసమ్మ అమ్మవార్ల ఆలయాల్లో గురువారం విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దూదిమెట్ల బాలరాజ్ , గంట హరికృష్ణ యాదవ్, ముద్దసాని నర్సింహారెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, ముద్దసాని శశికళా రెడ్డి, మెరుగు గోపాల్ యాదవ్, మామిడి సతి రెడ్డి, మర్ల ఐలయ్య, జక్కుల శంకర్సయ్య పులిపాలుపుల రాములు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌గా సుగుణ


సగ్గు సుగుణను సన్మానిస్తున్న మహిళలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌గా సీనియర్ సంఘబంధం సభ్యురాలికి అవకాశం ఇవ్వకుండా నాల్గవ సంఘబంధం సభ్యురాలికి అవకాశం ఇవ్వడం పట్ల మొదటి సంఘబంధం సభ్యులు ఏపీఏ పక్కీరయ్యతో పాటు సీసీలను, వీఓఏలను గురువారం నిలదీశారు. దీంతో అధికారులు స్పందించి ఇటీవల ఎన్నుకున్న అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఎన్నికను రద్దు చేసి నూతన చైర్మన్‌గా సగ్గు సుగుణకు ఎన్నిక చేశారు. సభ్యులుగా తవిటి పద్మ, సోలిపురం అరుణ, బండారి బాలమణి, పాశం వినోద, పాశం సంధ్య, కోల స్వరూప, గట్టు అమృత, వరికుప్పల రేణుక, పోతగాని విజయ, రామనర్సమ్మ, పోలెపాక సుశీల, మాద మలమ్మలను సభ్యులుగా ఎన్నుకున్నారు.

గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి


మాట్లాడుతున్న ఎంపీడీఓ నిరంజన్

ఆత్మకూరు(ఎం): నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీఓ నిరంజన్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేకాధికారుల సమావేశంలో మాట్లాడారు. చేతిపంపును రిపేరు చేయించాలని సూచించారు. అవసరమయితే వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకుని పైప్‌లైన్ ద్వారా రక్షిత మంచినీటి ట్యాంక్‌కు నీరు చేరే విధంగా ప్లాన్ తయారు చేయాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగసాయి, ప్రత్యేక అధికారులు షఫీమోద్దీన్, పద్మావతి, సునిల్ ప్రసాద్, గిరి పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

బీబీనగర్: మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అర్మీ మహిళా డిగ్రీ కళాశాలలో చేరేందుకు ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ పాండు రంగశర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 15వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా బీబీనగర్‌లో ని గిరిజన సంక్షేమ పాఠశాలలో 6,7,8,9తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం ఈ నెల 30వ తేదీ వరకు ,దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తుల పరిశీలన

ఆత్మకూరు(ఎం): ఓటరు నమోదు దరఖాస్తులను తహసీల్దార్ వి. రవికుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారం-6, ఫారం-8 దరఖాస్తులపై విచారణ జరిపించారు. ఓటు హక్కు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల నుంచి వివరాలను సేకరించారు. ఆయన వెంట ఆర్ఐ వై. మల్లిఖార్జున్‌రావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక


పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : మండల పరిధిలోని వేల్దేవి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ ఎస్ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరినవారిలో చిలుకూరి నర్సయ్య, చిలుకూరి సత్తయ్య, తిరుమలేష్ రామచంద్రయ్య ఉన్నారు. కార్యక్రమంలో వల్లంభట్ల రవీందర్ రావు, శ్రీనివాస్, సతీష్, సత్తయ్య, తదిరతులు పాల్గొన్నారు.

బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం


రాజాపేట : సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్


తుర్కపల్లి : కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తున్న బీజేపీ నాయకులు


వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న బొల్ల సుదర్శన్


సంస్థాన్ నారాయణపురం: సమావేశంలో మాట్లాడుతున్న దోనూరి వీరారెడ్డి

రాజాపేట : బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌వి వారెంటీలేని గ్యారంటీలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందన్నారు. ప్రతి మహిళకు రూ. 2వేలు, నిరుద్యోగ భృతి, రూ. 2లక్షల రుణమాఫీ, రైతు కూలీలకు ఏడాదికి రూ. 12వేలు, కైలు రైతుకు రూ. 15వేలు ఏమయ్యాయని ప్రశ్నించారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో కేంద్రియ విద్యాలయం, ఏయిమ్స్, జాతీయ రహదారులు, పాస్‌పోర్టు కేంద్రం తీసుకొచ్చానన్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రాజు, నాయకులు పాపిరెడ్డి, శ్రీను నాయక్, లక్ష్మణ్, దాచపల్లి శ్రీను, మెండు భగావన్‌రెడ్డి, రమేష్ నాయక్, వేణు, మార్క శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపునకు కృషిచేయాలి

తుర్కపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపుకోసం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు శత్రునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షుడిగా గోనే స్వరూప, దాసరి గురువయ్య, వల్లకాటి వెంకటేష్, కోశాధికారిగా గుండెబోయిన మల్లేష్, కార్యదర్శిగా రేణిగుంట భాస్కర్, ఓబీసీ అధ్యక్షులుగా చిలుకూరి రమేష్, కిసాన్ మోర్చ అధ్యక్షులుగా ఆకుల భాస్కర్, అధికార ప్రతినిధిగా కందుకూరి వేణు, యువ మోర్చా మండల అధ్యక్షుడిగా కానగంటి భాస్కర్ యాదవ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు జక్కుల వెంకటేశం, ఆంజనేయులు ,మాజీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, నరేందర్‌నాయక్, రమేశ్‌నాయక్, మేకల పాండు, శ్రీనివాస్, రాజుగౌడ్, సైదులు, సాయి, చాంద్‌పాషా, ప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలి

సంస్థాన్ నారాయణపురం: భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్‌లు అన్నారు. మండల కేంద్రంలో గురువారం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బచ్చనగొని దేవందర్, జక్కలి రాజు, సూరపల్లి శివాజీ, భాస్కర్ నర్సింహ్మ, రఘు, వెంకటాచారి, కిరణ్, బూస శ్రీనివాస్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు బొళ్ల సుదర్శన్ అన్నారు. అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల పదాధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు కేంద్ర పథకాలను వివరించాలన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కృష్ణ ,బచ్చు శ్రీనివాస్, మారోజు అనిల్ కుమార్, లింగస్వామి, డోగుపర్తి సంతోష్, గంగాదారి దయాకర్, వట్టిపల్లి సంతోష్,అప్పిశెట్టి సంతోష్,చిన్నం అంజమ్మ, బొలుగుల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాజాపేట : అప్రమత్తతతోనే దొంగతనాలను నియంత్రించవచ్చని యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యాపారస్తులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వ్యాపారస్తుడు తమ షాపుల ముందు సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలు ఆరుబయట పడుకుంటే ఇళ్లకు తాళాలు వేసుకోవాలన్నారు. అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుబయట నిద్రిస్తే విలువైన వస్తువులు వెంట ఉంచుకోవద్దన్నారు. అనుమానస్పదంగా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో యువకులు గ్రూపులుగా ఏర్పడి రక్షణ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో 2017 నుంచి 2023 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తి పన్ను బకాయిలు ఉన్న వారికి పెనాల్టీపై 90 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 31 వరకు రాయితీ వర్తిస్తుందన్నారు. 90 శాతం రాయితీ కింద రూ.67.62 లక్షలు బకాయి పన్నులు రావల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం రూ.6.67 లక్షలు మాత్రమే వసూలయ్యాయని తెలిపారు. అలాగే వృత్తి, వ్యాపార లైసెన్స్‌దారులు కూడా తమ లైసెన్స్‌లను వెంటనే రెన్యూవల్ చేసుకోవాలని కోరారు.

ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

భువనగిరిటౌన్ : ఆస్తి పన్ను, నల్లా బిల్లు, వృత్తి వ్యాపార లైసెన్సుల బకాయి వసూలు కోసం మున్సిపల్ కేంద్రంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఆస్తి పన్ను చెల్లించి సహకరించాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

మోత్కూరు: భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు కాంగ్రెస్ నాయకులు గురువారం సంబరాలు జరుపుకున్నారు. మోత్కూరు అంబేద్కర్ చౌరస్తాలో బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, జి.లక్ష్మీనర్సింహా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రామచంద్రు, ఆనందమ్మ, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, నాయకులు మలిపెద్ది మల్లారెడ్డి, కనకయ్య, పురుగుల నర్సింహ, స్వామి రాయుడు, పల్లపు సమ్మయ్య, చేతరాశి వీరస్వామి, ఉయ్యాల అంజయ్య, కోమటి జనార్దన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ'మస్తు'





నల్లగొండ: రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గురువారం బిజీబిజీగా గడిపారు. నల్లగొండ పట్టణంతో పాటు దర్వేశిపురంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వివాహానికి హాజరై డ్యాన్స్ చేశారు.